## రేపు కొల్లాపూర్‌లో సీఎం బహిరంగ సభ

- చురుగ్గా ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు



ప్రజాఆశీర్వాద సభ ప్రదేశంలో భూమిని చదును చేస్తున్న ట్రాక్టర్లు

కొల్లాపూర్, నవంబర్ 17: కొల్లాపూర్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయం సమీపంలో ఆదివారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరుకానున్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ సభ ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఆర్టీసీ బస్‌డిపో పక్కన అయ్యప్ప ఆలయం సమీపంలో జరిగే ఆశీర్వాద సభకు 70వేల మంది జనసమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆ ప్రాంతమంతా ఉన్న ముళ్ల పొదలను ట్రాక్టర్లతో తొలగించి భూమిని చదును చేశారు. ఆ ప్రాంతంలో పాతిన స్థలాల సిమెంట్ రాళ్లను కూలీల సహాయంతో నష్టపోకుండా ట్రాక్టర్ల ద్వారా తరలించారు. ఏర్పాటు చేసే వేదిక స్థలంలో ఏపుగా పెరిగిన ముళ్ల పొదలను స్థానిక సింగిల్‌విండో చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య, మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు మూలె కేశవులు పర్యవేక్షణలో జేసీబీతో తొలగించారు. శుక్రవారం ఈ ఏర్పాట్లను ఎమ్మెల్యే బీరం, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.

## బీరంను గెలిపించుకుందాం



చిన్నకొత్తపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 17: బీఆర్‌ఎస్ పార్టీ కొల్లాపూర్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకొందామని మండల పరిధిలోని చిన్నకొత్తపల్లి, కొత్తయాపట్ల, కల్వకోల్, జొన్నలబొగుడలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం వారు గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను, ఎమ్మెల్యే బీరం చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామాల్లో ఓటర్లకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు వినరాదని వారు ప్రజలకు వివరిస్తున్నారు. బీఆర్‌ఎస్ హయంలోనే రైతులకు గిట్టుబాటు ధర 24 గంటల ఉచిత విద్యుత్, అనారోగ్యాలకు గురైన కుటుంబాలకు ప్రభుత్వపరంగా ఎమ్మెల్యే ఆదుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సాయి ప్రసాదరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ యాదవ్, మండల బీ ఆర్‌ఎస్ నాయకులు రవి నాయక్, కొండ శ్రీనివాసులు, కల్వకోలు గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఎంపీటీసీ వెంకటస్వామి, తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరిద్దాం

వీపనగండ్ల, నవంబర్ 17 : రైతు సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గౌరారం వెంకట్ రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించి బీఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన కొల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 24గంటల ఉచిత కరెంట్‌ను అందజేసి.. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను అమలు చేస్తూ ఎరువుల కొరత లేకుండా నిరంతరం రైతు సంక్షేమం కోరుకుంటున్న సీఎం కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేసుకుందామన్నారు. కేసీఆర్ ప్రేమాభిమానాలతో కొల్లాపూర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న బీరం హర్షవర్ధన్ రెడ్డికి కేటాయించిన కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుటకు మండలంలోని ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, కొల్లాపూర్ తాలూకా బీఆర్‌ఎస్ నాయకులు సుదర్శన్ గౌడ్, ఆది, రఘు, గోపిచంద్, రమేశ్, మాజీ సర్పంచ్ ఎత్తం బాలస్వామి, నాయకులు కరుణాకర్ రెడ్డి, శివ, నారాయణ, కురుమయ్య, శ్రీను పాల్గొన్నారు.

# సాగు నీళ్లిచ్చిన బీఆర్‌ఎస్‌ను గెలిపిద్దాం

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- కోడేరు మండల కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక

కోడేరు, నవంబర్ 17: మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి సౌ కర్యం లేక ప్రజలు వలసవెళ్లి జీవనోపాధి పొందారన్నారు. 2016లో తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి బీడువారిన పొలాలకు సాగునీటి సౌకర్యం కల్పించి పచ్చని తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నా రు. అంతకుముందు నాగులపల్లి గ్రామ మాజీ సర్పంచు పిట్టలరాములుతో పాటు మరికొందరు కాంగ్రెస్ పార్టీ నాయకలు, కా ర్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే కోడేరుకు చెందిన బహుజన సంఘాల యాక్షన్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిసోమనాథ్ మంగళి వెంకటయ్య సీపీఎంకు చెందిన మి ద్దె నాగేశ్వర్, కోడేరు గుట్ట కాలనీకి చెందిన 30 మంది యువకులు గులాబీ తీర్థం పు చ్చుకున్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నా యకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, మార్కె ట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, కోడేరు సర్పంచు వెంకటస్వామి, నాయకులు బద్దుల శేఖర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

## అభివృద్ధి చేసేవారికి అండగా నిలవాలి

పాన్‌గల్, నవంబర్ 17: నియోజకవర్గంలో అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దవాజీపల్లి, దవాజీపల్లి తండా, రాయినిపల్లి, నిజామాబాద్, బుసిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన దాదాపు వందమంది కార్యకర్తలు శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. దవాజీపల్లి గ్రామ ఉపసర్పంచ్ కృష్ణయ్య గౌడ్, వార్డు సభ్యులు ఆంజనేయులు, శేఖర్‌యాదవ్, లక్ష్మీదేవమ్మ, రాంరెడ్డి, చెన్నమ్మ, బీజేపీ గ్రామ అధ్యక్షుడు లక్ష్మయ్య, బాలపీరుతో పాటు 60మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. దవాజీపల్లి తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు నార్యానాయక్, రేఖ్యానాయక్, శంకర్‌నాయక్,కృష్ణతోపాటు 10మంది కార్యకర్తలు, రాయినిపల్లిలో మాజీ ఉపసర్పంచ్ రాములు తోపాటు 10మంది కార్యకర్తలు, నిజామాబాద్ గ్రామానికి చెందిన యాదగిరి, కురుమూర్తి, రవిందర్‌తోపాటు 10మంది కాంగ్రెస్ కార్యకర్తలు, బుసిరెడ్డిపల్లిలో నాగరాజు, రాజు,విజయ్‌తోపాటు 10మంది కార్యకర్తలు చేరిన వారిలో ఉన్నారు. 19న కొల్లాపూర్‌లో నిర్వహించే సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీరం వారికి సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ వెంకటయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ఠాకూర్‌నాయక్, నాయకులు చంద్రశేఖర్‌నాయక్, జ్యోతినందన్‌రెడ్డి, యుగంధర్‌గౌడ్, సోమ్‌నాథ్‌నాయక్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## 24గంటల కరెంటు ఇచ్చిన కేసీఆర్



తీగలపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీరం విజయమ్మ

కోడేరు, నవంబర్ 17: తెలంగాణలో 24గంటల కరెంటు ఇస్తున్న బీఆర్‌ఎస్ పార్టీని ప్రతిఒక్కరూ ఆదరించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం సతీమణి విజయమ్మ ఓటర్లను కోరారు. శుక్రవారం ఆమె మండలంలోని తీగలపల్లిలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కరెంటు కోతలతో అన్నివర్గాల ప్రజలు అల్లాడిపోయారని, సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంటు సమస్య లేకుండా చేశారని చెప్పారు. అన్నివర్గాల ప్రజలు దీన్ని గుర్తుంచుకొని కారుగుర్తుకు ఓటేసి తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, యాదవ జాగృతి సేన మండల గౌరవ అధ్యక్షుడు బద్దుల శేఖర్‌యాదవ్, సర్పంచు శివారెడ్డి, గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

## చెల్లింపు వార్తలపై దృష్టి సారించండి




ఎంసీఎంసీ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, నవంబర్ 17 : ఎంసీఎంసీ సెల్ ద్వారా దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలను పక్కాగా గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని జీ1లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజువారి దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటిపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. అలాగే శాటిలైట్ ఛానెల్స్‌లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు.

## మహిళలు సామాజిక సేవలో ముందుండాలి

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 17 : మహిళలు సామాజిక సేవలో ముందుండాలని శ్రీ సాయి ప్రశాంతి ఛారిటబుల్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మురళి అన్నారు. సత్యసాయి బాబా 98వ జన్మదినోత్సవం సందర్భంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్, మగ్గం, పేయింటింగ్ శిక్షణ కార్యక్రమాలను శుక్రవారం నాడు వారు ప్రారంభించారు. కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ విశ్వప్రసాద్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కుపై విద్యార్థులచే ప్రతిజ్ఞ

నాగర్‌కర్నూల్, నవంబర్ 17 : జిల్లాలో ఓటర్లను అవగాహన కల్పించేందుకు జిల్లా స్వీప్ నోడల్ అధికారి కృష్ణా ఆధ్వర్యంలో యువ ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెడ్పీ సీఈవో, ఎంసీసీ నోడల్ అధికారిని ఉషా మాట్లాడారు. కార్యక్రమంలో నోడల్‌అధికారి రమాదేవి, ప్రిన్సిపాల్ ఖమర్ షాజహాన్ సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఖాజాబీ, లెక్చరర్లు శైలజ, కోదండరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్‌స్లిప్‌ల పంపిణీ

తిమ్మాజిపేట, నవంబర్ 17 : మండల కేంద్రంలో ఎన్నికలలో భాగంగా శుక్రవారం ఆయా బూత్‌లలో అధికారులు ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 29,30 బూత్‌లో ఓటర్లకు ఎన్నికల అధికారి కమల్‌కుమార్ స్లిప్‌లను అందజేశారు. ఓటర్ల ఇంటికి వెళ్లి వివరాలను తెలుసుకుని స్లిప్‌లను అందించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం



కేతేపల్లిలో బీఆర్‌ఎస్ కార్యకర్తల ప్రచారం

పాన్‌గల్, నవంబర్ 17: మండలకేంద్రం తోపాటు కేతేపల్లి, బండపల్లి, గోప్లాపూర్, రేమద్దుల తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా కారు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విండో డైరెక్టర్లు రాజేశ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షులు శ్రీనివాసులునాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.